
'అష్ట' సూత్రాలతో క్యాన్సర్‌కు చెక్

ముందు జాగ్రత్తలతో ప్రతి ఇద్దరిలో ఒకరిని కాపాడొచ్చు

అమెరికన్ క్యాన్సర్ సొసైటీ సూచనలు > 7



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శనివారం SATURDAY 13.7.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 18 ॥ వెల (Price) రూ.6.50 | సప్తమి

శనివారం, సూర్యోదయం: 5-49, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి పగలు 3-07 వరకు, తదుపరి అష్టమి. నక్షత్రం: హస్త రాత్రి 7-14 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-12 నుంచి తెల్లవారుజాము 5-58 వరకు. రాహుకాలం: ఉదయం 9-06 నుంచి ఉదయం 10-43 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-49 నుంచి ఉదయం 7-34 వరకు. అమృతకాలం: పగలు 12-28 నుంచి పగలు 2-12 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



## మైనర్‌పై పోలీసుల కాల్పులు

నాంపల్లి రైల్వేస్టేషన్ వద్ద అర్ధరాత్రి డెకాయిట్ ఆపరేషన్

బాలుడి తొడపై బుల్లెట్ గాయం.. మరొకరు అరెస్టు > 10

## రాజ్యాంగ హత్యాదినంగా జూన్ 25 > 7

ఎమర్జెన్సీకి గుర్తుగా ఏటా నిర్వహణ


కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్

## గుదిబండల్లా గ్యారెంటీలు!

నిధులన్నీ వాటికే ఖర్చవుతున్నాయి

అభివృద్ధికి కేటాయింపుల్లేవు

కర్ణాటక సీఎం సలహాదారు రాయరెడ్డి వ్యాఖ్యలు > 7




# ఎలుకల కలకలం

- మరో నలుగురు గురుకుల విద్యార్థులను కరిచిన మూషికాలు
- రామాయంపేట ఘటన మరువకముందే నర్సాపూర్‌లో రిపీట్
- గుట్టుచప్పుడు కాకుండా చికిత్స చేయించిన గురుకుల సిబ్బంది

నర్సాపూర్, జూలై 12: గురుకులాల్లో ఎలుకలు విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి, పగలూ తేడా లేకుండా గదుల్లోకి వచ్చి విద్యార్థులను కొరుకుతున్నాయి. వరుసగా జరుగుతున్న ఈ ఘటనలతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. గురువారం మెదక్ జిల్లా రామాయంపేటలోని గురుకుల హాస్టల్‌లో విద్యార్థినులను ఎలుకలు కరిచిన ఘటన మరువకముందే.. శుక్రవారం > 11వ పేజీలో

# నేతన్న ఆత్మహత్య



ఉపాధి లేక.. అప్పుల భారం మోయలేక..

ఉరేసుకున్న మగ్గం కార్మికుడు శంకరయ్య

కట్టంగూర్, జూలై 12 : ఉపాధి కరువై.. అప్పులు భారమై ఓ చేనేత కార్మికుడు ఉరి వేసుకున్నాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకున్నది. కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామానికి చెందిన ఏలె శంకరయ్య (47) మొదట నల్లగొండలో చేనేత కార్మికుడిగా పని చేస్తూ మూడేండ్ల క్రితం బతుకుదెరువు కోసం కట్టంగూర్ చేరుకున్నాడు. ఇందిరమ్మ కాలనీలో ఇల్లు కట్టుకొని అప్పు చేసి సొంతంగా పవర్ లూమ్ (సాంచాలు) ఏర్పాటు చేసుకున్నాడు. భార్య నర్సమ్మతో కలిసి మగ్గం నేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వారికి ఇద్దరు > 2వ పేజీలో

# రైతన్నల బలవన్మరణం



సభావట్ రమేశ్ (ఫైల్) లక్ష్మయ్య (ఫైల్)

ఓ వైపు వర్షాభావ పరిస్థితి.. మరోవైపు అప్పుల భారం

ఇద్దరు అన్నదాతల ఆత్మహత్య

చందంపేట/పాలకుర్తి, జూలై 12 : వర్షాభావ పరిస్థితులకు తోడు అప్పుల భారం పెరగడంతో మనస్తాపం చెంది ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనలు నల్లగొండ, జనగామ జిల్లాల్లో చోటుచేసున్నాయి. వివరాలు ఇలా.. నల్లగొండ జిల్లా చందంపేట మండలం తెల్దేవర్‌పల్లి గ్రామానికి చెందిన సభావట్ రమేశ్ (30) తనకున్న ఎకరంతో పాటు మరో ఐదెకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల వర్షాభావ పరిస్థితులతో పత్తి > 2వ పేజీలో

# డీఎస్సీ పరేషాన్!

## తప్పులతడకగా హాల్‌టికెట్లు.. తలపట్టుకుంటున్న అభ్యర్థులు



- ఒక పరీక్ష నిజామాబాద్‌లో.. మరొకటి మేడ్చల్‌లో..
- ఒకే అభ్యర్థికి ఒకే రోజు వేర్వేరు జిల్లాల్లో పరీక్షలు
- రెండు పరీక్ష కేంద్రాల మధ్య 150 కి.మీ దూరం
- గందరగోళంగా నిర్వహణ.. అభ్యర్థుల్లో ఆందోళన

**డీఎస్సీ అభ్యర్థుల డిమాండ్లను అస్సలే పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం ఆదిలోనే తన వైఫల్యాన్ని బయటపెట్టుకున్నది. ఆన్‌లైన్ పరీక్ష నిర్వహణకు ముందుకొచ్చిన సర్కారు.. పరీక్ష నిర్వహణలో ఒక సమగ్ర విధానాన్నే రూపొందించలేకపోయింది. హాల్‌టికెట్లలో తప్పులు దొర్లడం, ఒకే అభ్యర్థికి ఒకేరోజు దూరంగా ఉన్న వేర్వేరు కేంద్రాలను కేటాయించడంపై అభ్యర్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. మొదట్లోనే ఇలాంటి తప్పులు జరిగితే ఆన్‌లైన్ పరీక్షల్లో, ఉద్యోగాల భర్తీ విషయంలో ఎలాంటి తప్పులు దొర్లుతాయోనని వారు ఆందోళన చెందుతున్నారు.**

హైదరాబాద్, జూలై 12 (నమస్తే తెలంగాణ): ఎక్కడి నిజామాబాద్.. ఎక్కడి మేడ్చల్.. దాదాపు 150 కిలోమీటర్లకు పైగా దూరం. 3 గంటలకు పైగా ప్రయాణం. ఆ అభ్యర్థి నివాసం ఉండేది కామారెడ్డి. ఒకేరోజు ఉదయం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు మేడ్చల్‌లో ఒక పరీక్ష. తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మరో పరీక్ష. ఉదయం పరీక్ష ముగించుకున్న వ్యక్తి మధ్యాహ్నం రెండు గంటల కల్లా 150 కిలోమీటర్లకు పైగా ప్రయాణించగలడా? పరీక్ష రాయగలడా? ఎలా సాధ్యం. మరో మహిళా అభ్యర్థికి ఉదయం మేడ్చల్‌లో, మధ్యాహ్నం మహబూబ్‌నగర్‌లో పరీక్ష ఉన్నది. ఈ రెండింటి మధ్య సుమారు 150 కిలోమీటర్ల దూరం. ఇవేమీ చూడకుండా పాఠశాల విద్యాశాఖ అధికారులు డీఎస్సీ పరీక్ష కేంద్రాలను > 2వ పేజీలో



శుక్రవారం కొడంగల్‌లోని 'కడా' కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు, రైతులు

# భూములివ్వం!

- మెడికల్ కాలేజీకోసం మమ్మల్ని రోడ్డున పడేస్తరా?
- అభివృద్ధి ముసుగులో అన్నదాతల కడుపుకొట్టొద్దు
- కొడంగల్‌లో రైతుల తిరుగుబాటు.. 'కడా' ముట్టడి
- 2013 భూసేకరణ చట్టం వర్తింపజేయాలని డిమాండ్

కొడంగల్, జూలై 12: 'మెడికల్ కాలేజీ కోసం మా బతుకులను రోడ్డున పడేస్తరా? ఏండ్ల నుంచి సాగుచేసుకుంటున్న భూములను అభివృద్ధి ముసుగులో గుంజుకుంటమంటే ఎట్ల? ఎవుసాన్నే నమ్ముకొని బతుకుతున్న మా పొట్టకొట్టద్దు.. ఈ భూములను ఇచ్చేది లేదు' అని ప్రభుత్వంపై రైతులు తిరగబడ్డారు. ప్రజాసంఘాల నాయకులతో కలిసి వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలోని 'కడా' కార్యాలయం ఎదుట శుక్రవారం బైఠాయించి > 2వ పేజీలో

## బ్రాహ్మణ సంక్షేమం

# అగమ్యగోచరం



- బ్రాహ్మణ పరిషత్తు ఉన్నట్టా? లేనట్టా?
- కేసీఆర్ హయాంలో ఏటా 100కోట్లు
- ఆ పథకాలనూ ఇప్పుడు నిలిపివేశారు
- పేద కుటుంబాల్లో చీకట్లు నింపొద్దు
- ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలె
- రేవంత్‌కు హరీశ్‌రావు బహిరంగ లేఖ

హైదరాబాద్, జూలై 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే బ్రాహ్మణ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ సర్కార్ బ్రాహ్మణ పరిషత్తు ద్వారా అమలు చేసిన కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, వాటిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించటంతో సంక్షేమ పరిషత్తు ద్వారా అమలు చేసే పథకాలు నిలిచిపోయాయని తెలిపారు. ఈ విషయంలో సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పేద > 2వ పేజీలో

## చేరినచోటే పాతుకుపోయారు!

దశాబ్దాలుగా ఒకేచోట డాక్టర్లు, బోధన సిబ్బంది తిష్ట

దీర్ఘకాలంగా పనిచేస్తున్నవారి జాబితా విడుదల > 10

## అనధికారికంగా అర్చక బదిలీలు!

ఎండోమెంట్ యాక్ట్‌కు దేవాదాయ శాఖ తూట్లు

బలవంతంగా ఆప్షన్లు అడుగుతున్న అధికారులు

బదిలీలు ఆపకపోతే ఉద్యమం: సంఘాలు > 10

